# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
# ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకోసం పునరావాస సహాయ విధానం - 2005

## 1వ అధ్యాయం - విధానం

పరిచయం:

### 1.0 పీఠిక

1.1 మౌలిక సదుపాయాలప్రాజెక్టులతోపాటు ప్రజా కార్యాలకోసం తప్పనిసరిగా భూమిని సేకరించడంవల్ల ప్రజలు నిర్వాసితులవుతున్నారు. ప్రజలు తమ గృహాలను, ఆస్థులను, జీవనోపాధిని వదులుకోవల్సి వస్తుంది. నిర్వాసనవల్ల ప్రజలు తమ భూములు, జీవనోపాధి, వనరులను కోల్పోవడమే కాకుండా ఇతర బాధాకరమైన, మానసికమైన, సాంఘిక - సాంస్కృతిక పరిణామాలు ఏర్పడుతున్నాయి. నిర్వాసన తప్పనిసరైనచోట నిర్వాసన భారీగా జరగకుండా వీలయినంతమేరకు తగ్గించాల్సిన అవసరాన్ని, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలపునరావాస సహాయానికి సంబంధించిన విషయాలను తగిన జాగ్రత్తతో, మానవతా దృష్టితో, ముందుచూపుతో వ్యవహరించాల్సిన అవసరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తిస్తున్నది. అట్టి విధానం ముఖ్యంగా గిరిజనులు, చిన్న, సన్నకారు రైతులు, మహిళలవిషయంలో అవసరం.

1.2 నగదు రూపంలో నష్టపరిహారం చెల్లింపు విధానం ప్రభుత్వానికి స్వాధీనపరచు వ్యవసాయ భూమి, గృహ ఆవరణలు, ఇతర వనరులను ప్రభావిత కుటుంబాలు పొందడానికి అనేక సందర్భాలలో వీలుకల్పించడం లేదు. తమ జీవనం / జీవనోపాధి కోసం సేకరించిన ఆస్థులపై పూర్తిగా ఆధారపడిన వ్యక్తులవిషయంలో ఇబ్బందులు మరింత ఎక్కువగా ఉన్నాయి. ఉదాహరణకు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, అటవీ నివాసులు, కౌలుదార్లు, చేతి వృత ్తులవారి కష్టాలు, దయనీయ పరిస్థితి తీవ్రంగా ఉంది. అయినప్పటికీ, వారు నగదు నష్టపరిహారానికి అర్హులుకారు.



1.3 ఈ విధానం ముఖ్యంగా ఆస్తులులేని గ్రామీణ పేదలకు సహాయమందించి వనరులు తక్కువగా ఉన్న వర్గాలు అంటే నిర్వాసిత చిన్న, సన్నకారు రైతులు, ఎస్.సిలు., ఎస్.టిలు., మహిళలపునరావాస కృషికి మద్దతునివ్వాల్సిన అవసరముందని సూచిస్తున్నది. అంతేకాక, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు, ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు, పునరావాస సహాయ యంత్రాంగం మధ్య సమర్థ వంతమైన చర్చలకోసం సమగ్ర వ్యవస్థను ఏర్పరచాలని ఈ విధానం ఉద్దేశిస్తున్నది. ఈ చర్చలవల్ల వ్యయాలవిషయంలో కచ్చితత్వాన్ని సాధించి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి, నిర్వాసిత వ్యక్తులు ముఖ్యంగా వనరులు తక్కువగా ఉన్న వర్గాలవారి అవసరాలపై తగిన శ్రద్ధ చూపడానికి వీలవుతుందని ఆశించడమయింది. చర్చలు, సంప్రదింపులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనేది ఉద్దేశం. దీనివల్ల, ఈ ప్యాకేజి పనిచేయగలపరికరం రూపంలో అందరి ఆమోదాన్ని పొందుతుంది. అందరు స్టేక్‌హొల్డర్లు / సంబంధిత సంస్థలకు సంతృప్తి కలుగుతుంది.

1.4 ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల, ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలపునరావాస, సహాయానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానం, ఈ విధానంలో నిర్వచించిన, ప్రకటించబడిన ప్రాజెక్టులకు వర్తిస్తుంది.

1.5 ఈ విధానం క్రింద ఉద్దేశించిన ప్రయోజనాలు ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు, నిర్వాసిత కుటుంబాలు ముఖ్యంగా ఎస్.సి./ఎస్.టిలతోపాటు వనరులు తక్కువగా ఉన్న వర్గాలకు అందేలా చూడడానికిగాను ఆర్ అండ్ ఆర్ అడ్మినిస్ట్రేటర్ ఈ విధానాన్ని కచ్చితంగా అమలుపరచాలి.